రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మెంటాడ విద్యార్థులు

విశాలాంధ్ర-మెంటాడ: ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీలకు మెంటాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జూనియర్ సబ్ జూనియర్ విభాగంలో ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో 9వ తరగతికి చెందిన ఎస్. చంద్రమౌళి, పి.ధనుంజయ, జి.భోగరాజు 8 వ తరగతికి చెందిన టి. అఖిల్ విజయనగరం జిల్లా జట్టుకు ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి తెలిపారు. వీరు ఈనెల 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చేవెళ్ళలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, అలాగే జూనియర్స్ విభాగంలో ఎస్.చంద్రమౌళి, పి.ధనుంజయ సెప్టెంబరు 8 నుండి10 వరకు అనంతపురం లో జరగనున్న రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను, పూర్వవ్యాయామ ఉపాధ్యాయుడు టి.శ్రీనివాసరావును హెచ్ఎం జి.వి.రఘురాం ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-గరివిడి: మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయికిరణ్ పాల్గొని దోమల నిర్మూలనతోనే వ్యాధులను నివారించ వచ్చని తెలిపారు. వర్షాకాలం కారణంగా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు బారినపడకుండా చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలెను తెలిపారు. కార్యక్రమంలో బి శ్రీనివాస్‌దేవ్, వెంకటలక్ష్మి, గాయత్రి, ప్రసాద్, సుజాత, కవిత, దుర్గా పాల్గొన్నారు.

చిరంజీవి సేవా కార్యక్రమాలు కోట్లాదిమంది అభిమానులకు స్ఫూర్తిదాయకం

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చిరంజీవి సేవా కార్యక్రమాలు కోట్లాదిమంది అభిమానులకు స్ఫూర్తిదాయకమని జనసేననేత గురాన అయ్యలు అన్నారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవాసంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజుబుధవారం మెగాభిమానులకు చిరు సత్కారాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గురాన అయ్యలు మాట్లాడుతూ చిరంజీవి ఒక మహానటుడిగా మాత్రమే కాక తన సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి గొప్పసేవలు అందించారని పేర్కొన్నారు. చిరంజీవి నటుడిగానే కాకుండా, మానవతా వాదిగా కూడా ఎంతోమంది హృదయాల్లో స్థానం సంపాదించారన్నారు. కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు), చిరంజీవి యువత ప్రతినిధులు, జనసేన యువనాయకులు విడుగు సతీష్, లాలిశెట్టి రవితేజ, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్, ఎంటి రాజేష్, అడబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణ అద్దె బకాయిలను ఉపేక్షించబోము

విశాలాంధ్ర-విజయనగరం : నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న దుకాణ అద్దె బకాయిలను ఉపేక్షించబోమని సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం ఐడియస్ యంటి షాపింగ్ కాంప్లెక్స్, మరియు జనతా బజార్లో బకాయి ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి అద్దెలను రాబట్టారు. కొందరు కొంత సమయం కావాలని కోరగా కాల పరిమితిలోగా అద్దెలు చెల్లించాలని లేనియెడల దుకాణాలను మూసివేస్తామని తెలిపారు. ఈ మధ్య అద్దె దుకాణాల వద్దకు వెళ్లి నోటీసులు అందించడంతోపాటు తక్షణమే అద్దెలు చెల్లించాలని చెప్పారు. దీంతో ఈ రోజు కొంతమంది చెల్లించారు. మిగిలిన వారు కూడా తక్షణమే చెల్లించాలని సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు చెప్పారు.

గుడుపూరుపేట పంచాయితీలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-దెంకాద: మండలంలోని బుధవారం గునుపూరుపేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి టి సంగీత అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వరి పంటలో కలుపు నివారణ పద్ధతుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. మరియు వివిధ పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు సెప్టెంబర్ 15 లోపు సంబంధించిన రైతు సేవా కేంద్రం ను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి నాట్లు వేసే ముందు నారు చివర్లు తుంచి నాటుకోవడం వల్ల పురుగు ఉధృతిని తగ్గించ వచ్చినని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు ఎం పి ఈ ఓ .లిఖిత పాల్గొన్నారు.

పేదలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కింది

నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పేద ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కిందని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. బుధవారం 30 వ డివిజన్ ధర్మపురిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను మోసం చేసిన ఘనత కేవలం కూటమి ప్రభుత్వంకే దక్కిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది రోజుల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈనెల 15న అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తూ తూ మంత్రంగాఅమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే తల్లికివందనం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్‌ల పథకాలను అసంపూర్ణంగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలంతా గుర్తిస్తున్నారన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు మోసం చేయడం చంద్రబాబుకు కొత్త కాదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలంతా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యవసర వస్తువులు రోజురోజుకీ పెరుగుతున్నప్పటికీ వాటిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కూటమి నాయకులంతా ప్రజల మధ్య తిరిగే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలంతా తమ వద్దకు వచ్చి పూర్తిగా మోసపోయామన్న విషయాన్ని చెబుతున్నారన్నారు. మహిళలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేయడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజలంతా కూటమి మోసాలను గుర్తించాలన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అత్తా కోడళ్ళ మధ్య ఘర్షణ..అత్త మృతి

విశాలాంధ్ర-జామి: అత్తా కోడళ్ళ మధ్య ఓ భూ వివాదం చిలికి చిలికి గాలి వానగా మారడంతో ఒకరినొకరు చేతితో కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ ఘర్షణలో అత్త నేలపై పడడంతో తలకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని జెడివలస గ్రామంలో గూనూరు కొండమ్మ,కోడలు గూనూరు లక్ష్మీ లకు కొంతకాలంగా భూమికి సంబంధించి ఘర్షణలు జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం సాయంత్రం ఇరువురి మధ్య వివాదం రేగింది. ఈ సమయంలో కోడలు లక్ష్మి బలంగా తోయడంతో గూనూరు కొండమ్మ నేలపై పడిపోయింది. ఆమె తలకు దెబ్బలు తగలడంతో వెంటనే ఆమెను జామి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆమె మరణించినట్లుగా వైద్యులు నిర్ధారించారు. సంఘటన సమాచారం అందుకున్న జామి పోలీసులు జెడివలస గ్రామాన్ని సందర్శించారు. వివాదానికి గల కారణాన్ని తెలుసుకున్నారు. ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జామి ఎస్ఐ వీర జనార్ధన్ కేసును నమోదు చేసుకున్నారు.

శిథిలావస్థలో మండల పరిషత్ కార్యాలయం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండల పరిషత్ కార్యాలయం శిథిలావస్థలో ఉంది. ఎప్పుడు ఎవరి మీద పడిపోతుంది అని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్ల నుండి శిథిలావస్థలో ఉందని విధులు నిర్వహించకుండా ప్రక్కనే ఉన్న భవనంలో మండల పరిషత్తు కార్యాలయం విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ సమావేశ భవనంలో సమావేశాలు అప్పుడప్పుడు నిర్వహిస్తారు. ఈ వర్షాకాలంలో పూర్తిగా కారిపోతుంది. ఎప్పుడు ఎవరిపై పడిపోతుందోనని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు మండల పరిషత్ కార్యాలయమును నూతన భవనానికి మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు...

ఎరువుల కొరత లేకుండా చూడాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు

విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి విజయ నగరం జిల్లాలో రైతులకు ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్‌లో 1 నుండి 7 స్థాయి సంఘ సమా వేశాలు జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జరిగాయి. ఉమ్మడి జిల్లాల్లో యూరియా కొరత ఉందని, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని సభ్యులు తెలిపారు. ఒక ఎకరా వున్న రైతుకు ఒక బ్యాగ్ అలాగే 10 ఎకరాలు ఉన్న రైతుకి కూడా ఒక బ్యాగ్ ఇవ్వడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు రెండు జిల్లాలు వ్యవసాయ శాఖ జేడీ లు మాటడ్తూ రెండు రోజుల్లో యూరియా వస్తుంది అని చెప్పిన పిదప కొత్తగా రాబోయే యూరియా సక్రమ పద్ధతిలో క్షేత్ర స్థాయి సిబ్బందినీ వినియోగించి పంపిణీ చేయవలసిందిగా అధ్యక్షులు ఆదేశించారు. ఇంత వరకు పింఛన్లు పొందుతున్న వికలాంగ పింఛను లబ్ధిదారులు నిజంగా అర్హత ఉన్న వారు కూడా నోటీసులు ఇచ్చి నిలిపి వేయిచున్నారని, ఇది అన్యాయం అని ఉదాహరణకు మక్కువ గజపతినగరం మండలాల జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు మావుడి శ్రీనివాసరావు, గార తవుడు డిఆర్‌డిఏ పి.డి దృష్టికి తీసుకు వచ్చారు. వాటిని తక్షణమే మళ్ళీ పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలి అని కోరారు . దీనిపై అద్యక్షులు శ్రీనివాస రావు మాట్లాడుతూ అర్హత లేని వారికి నిలిపివేసిన ఒక అర్థం ఉంది ఎక్కువ శాతము అర్హత ఉన్న వారికి నిలిపివేయడం ప్రజలు చాలా ఆందోళన కు గురి అవుతున్నారు కావున తక్షణమే పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు లో తీవ్ర జాప్యం జరుగుతుంది అని సభ్యులు తెలిపిన పిదప త్వరిత గతిన మంజూరు లో జాప్యము లేకుండా చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశాల్లో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, ఉమ్మడి జిల్లాలకు చెందిన అధికారులు, వైస్ చైర్మన్ మరిసర్ల బాపూజీ నాయుడు, సభ్యులు కే. సింహాచలం,సంకిలి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీయండి

మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బుధ ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 26వ వార్డు సాయి నగర్ లో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ వంగపండు శ్రీరాములు నాయుడు, దువ్వన వెంకట రమణ, పరవాడ సతీష్, వివిధ వార్డు ఇంచార్జ్ లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదాయం మిగులకై పెన్షన్ల కుదింపు నిర్ణయం సిగ్గుచేటు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రభుత్వ ఆదాయం మిగులు కోసం వికలాంగ, వృద్ధాప్య, వితంతు మొదలైన అర్హులైన వారికి చెల్లిస్తున్న పెన్షన్లు కుదించాలని చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయం చాల సిగ్గు చేటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ విజయనగరం నియోజకవర్గ సమితి బుధ వారం ఉదయం జరిగిన పి. డబ్ల్యూ మార్కెట్ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు చేయడానికి ఖజానాలో డబ్బులు సరిపోవడం లేదని నెపంతో నేటి వరకు అర్హులైన వారికి ప్రభుత్వం చెల్లిస్తున్న సామాజిక పెన్షన్లులలో కోతలు విధించడం అనేది ఒకరి కడుపు కొట్టి మరొకడికి పెట్టినట్టు అన్న చందంగా ఉందని విమర్శించారు. అర్హులైన పేదలకు పెన్షలు రద్దు చేసి ఆ సొమ్ములతో మరొక పథకాన్ని అమలు చేస్తే ఇందులో చంద్రబాబు కూటమి గొప్పతనం ఏముందని ఈ మాత్రానికే ఏదో ఘనకార్యం సాధించి నట్టు జెబ్బలు చరచడం ఎందుకని దుయ్యబట్టారు. విజయనగరం జిల్లాలో విభిన్న ప్రతిభావంతులైన వికలాంగ పెన్షన్లకి సంపూర్ణమైన అర్హత కలిగిన వారు మొత్తం 36,550 మంది ఉండగా, అనారోగ్యంతో భాధలుపడుతూ మంచానికే పరిమితమై ప్రభుత్వం నుంచి నెలకి చికిత్స అవసరాల నిమిత్తం నెలకి 15,000 రూపాయిలు ఆర్థికసాయం పొందు తున్న అర్హులైన వారు మొత్తం 956 మంది, కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ నెలకి చికిత్స అవసరాల నిమిత్తం నెలకి 10వేలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందుతున్న వారు మొత్తం 323 మంది ఉండగా అలాంటి అభ్యాగుల నుంచి కూడా ప్రభుత్వం నోటి కాడ కూడు లాక్కోవడం దుర్మార్గమని విమర్శించారు. ఎలాంటి ఆధారం లేక నేటి వరకు ప్రభుత్వం చెల్లిస్తున్న ఆర్థిక సాయంతోనే వారి జీవనాధారం, చికిత్స అవసరాల కోసం ఆధారపడి ఉన్నవాళ్లకు నేడు అధికారంలో ఉన్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం కొత్తకొత్త నిబంధనలు పెట్టి అర్హులైన వారికి చెల్లిస్తున్న పెన్షన్లు రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. కొత్త నిబంధనలతో ఇబ్బందులు పెడుతూ అర్హులైన వారి పెన్షన్లు రద్దుచేయాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలి లేదా అర్హత కలిగిన వారు అర్హతను నిరూపించుకునేందుకు వెళ్ళలేని స్థితిలో ఉన్నారు కాబట్టి ఎక్కడిక్కడ స్థానికంగా శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న పెన్షన్లు కొనసాగిస్తూ నేటికీ అర్హత కలిగిన కూడా పెన్షన్ వర్తించని వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేస్తూ పోరాడుతుందని తెలిపారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: పట్టణంలో తోట పాలెం వద్ద ఉన్న సత్య డిగ్రీ & పీజీ కళాశాల ఎన్‌సిసి కేడెట్ జి.సూరిబాబు ఆగస్టు 11 నుండి 19 వరకు ఈస్ట్ గోదావరి జిల్లా, పెద్దాపురం (కాకినాడ)లో జరిగిన ప్రతిష్టాత్మకమైన ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్ పోటీలో పాల్గొని కళాశాలకు గౌరవాన్ని తెచ్చారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, అధ్యాపకవర్గం ఆయన ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అన్ని వసతులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

- ఐదెకరాల స్థలం కేటాయింపు

భవన నిర్మాణానికి ప్రతిపాదనలు - కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అన్ని వసతులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. తాత్కాలికంగా దీనికోసం అనువైన ప్రయివేటు భవనాన్ని చూడాలని సూచించారు. కళాశాల నిర్మాణానికి ఐదెకరాల స్థలాన్ని కేటాయించామని, భవన నిర్మాణాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతమున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వసతి సరిపడకపోవడంతో, కొత్త భవనాన్ని చూడాలని ఇటీవల జరిగిన డిఆర్‌సి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు కొత్త భవనం కోసం పట్టణంలోని పశు సంవర్ధకశాఖ కేంద్ర కార్యాలయ భవన సముదాయాన్ని కలెక్టర్ అంబేద్కర్ బుధవారం పరిశీలించారు. మూడు అంతస్థుల్లోని ప్రతీ గదిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైనన్ని గదులు, వసతులు అక్కడ అందుబాటులో లేవని నిర్ధారించారు. డిగ్రీ కళాశాల భవనం కోసం ఇప్పటికే వేణుగోపాలపురం వద్ద ఐదు ఎకరాలను కేటాయించడం జరిగిందని, భవన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాద నలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఇక్కడ తాత్కాలిక గదుల నిర్మాణానికి రూ.పది లక్షలు మంజూరు చేస్తామని చెప్పారు. దీనిపై ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్‌కుమార్ గుప్తతో మాట్లాడారు. ప్రస్తుతానికి ప్రయివేటు అద్దె భవనానికి కళాశాలను తరలించాలని, అద్దె మంజూరు చేస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు విద్యార్థులకు అన్ని వసతులతో తగినంత విశాలమైన ప్రయివేటు భవనాన్ని గుర్తించి, ప్రస్తుతం సంస్కృత కళా శాలలో నడుస్తున్న డిగ్రీ కాలేజ్‌ను దానిలోకి తరలిం చాలని స్థానిక అధికారులను కలె క్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పశు సంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జెడి డాక్టర్ ఎస్. దామోదరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రేఖ, ఆయా శాఖల ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వేను పరిశీలించిన డిపివో

విశాలాంధ్ర -జామి: మండలం లోని భీమసింగి పంచాయతీ పరిధిలోని యాత పాలెంలో జరుగుతున్న స్వమిత్వ సర్వేను జిల్లా పంచాయతీ అధికారి మల్లిఖార్జునరావు బుధవారం పరిశీలించారు. గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును గమనించి గ్రామ కార్యదర్శి వాసంతిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. సర్వే చేస్తున్న సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా డివివో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న గ్రామకంతంకు చెందిన ఖాళీస్థలాలను గుర్తించి వాటికి యాజమాన్య హక్కులను కల్పించేందుకు స్వమిత్వ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డిపివోతో పాటు డిప్యూటీ ఎంపిడివో జి. ఉమా, ఇతర పంచాయతీల కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం నీలావతి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (ఐ. ఇ. సి) క్యాంపెయిన్ కు గ్రామ ప్రజలకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ ఆర్ రామునాయుడు మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ అంటే ఏమిటీ అవి ఎన్ని మార్గాలు ద్వారా వస్తుంది.అని వివరించడం జరిగింది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి మరియు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు చూపరాదని, అలాగే యువత డ్రగ్స్ తీసుకుని పెడదారిని పడుకున్నారని తెలియజేశారు. గ్రామంలో యువత పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగినది.అలాగే మరింత సమాచారం తెలుసుకునుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1097కు కాల్ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగుల తనిఖీలపై అన్యాయం

- తనిఖీలు పేరిట పింఛన్లు తొలగింపు
- పుట్టుకతో పోలియో ఉన్నవారికి సైతం నిలిపివేసిన వైనం
- మండలంలో 421 మందికి పైబడి నోటీసులు

విశాలాంధ్ర-గుర్ల: దివ్యాంగుల పింఛన్లు రద్దుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయమని వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. బుధవారం నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ అందజేస్తున్నా మని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు పింఛన్లు రద్దు చేస్తూ నోటీసులు అందిస్తుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నా రన్నారు. ఇంతవరకు కొత్తగా ఒక దివ్యంగుని కూడా పింఛన్ మంజూరు చేయకుండా, ఇప్పుడు ఉన్నవి రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం మంచి పద్ధతి కాదని అన్నారు. దివ్యాంగుల్లో బోగస్ పింఛన్ పొందుతున్న వారు ఉన్నారని ముఖ్యమంత్రి చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న సమయంలోనే ఆధార్ కార్డులు మార్పుచేసుకుని తెలుగుదేశం నాయ కులు, జన్మభూమి కమిటీ సభ్యులు లబ్ధిదారులైన విషయం కూటమి నాయకులు గుర్తురగాలని వివరించారు. మరోసారి వైద్యఅధికారులతో పింఛన్ రద్దయిన దివ్యాంగుల దివ్యాంగత్వాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల తరపున పోరాటం చేస్తామన్నారు.

వివాహిత అనుమానస్పద మృతి

విశాలాంధ్ర-గజపతినగరం: మండలం లోని పిడిసీల గ్రామంలో కుర్రోతు సాయి సుధ(29) అనే వివాహిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని బుధవారం మృతి చెందింది. ఈ ఘటన భర్త పిల్లలు బయటకు వెళ్లిన తర్వాత జరిగిందని గజపతినగరం ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలిపారు . తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

గురజాడ పాఠశాలలో బోల్కర్ వర్ధంతి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: స్థానిక గురజాడ పాఠశాలలో నరేంద్ర దా బోల్కర్ వర్ధంతి పురస్కరించుకొని మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ విద్యా ర్థులతో సెమినార్ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజి మాట్లాడుతూ నరేంద్ర దాబోల్కర్ పోరాడి తీసుకువచ్చిన మూఢనమ్మకాల వ్యతిరేక చట్టాన్ని అన్ని రాష్ట్రాల్లోనూ వచ్చే విధంగా చట్టాలను చేసినట్లయితే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందనికార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీపేటలో పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

పాల్గొన్న ఎమ్మెల్యే లలిత కుమారి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : ఎస్.కోట మండలం కృష్ణమహంతిపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఎస్.కోట శాసనసభ్యు రాలు లలిత కుమారి మరియు డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ పాల్గొన్నారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైనా చైర్మన్ మేడపురెడ్డి శ్రీను, డైరెక్టర్లు ఇందుకూరి శ్రీనివాసరాజు, పెంటకోట రమణబాబు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈరోజు అనగా బుధవారం ఎస్.కోట మండలం రాజీపేటలో గల కో-ఆపరేటివ్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ "మేడపురెడ్డి శ్రీను కృష్ణ మహంతిపురం పీఏసీఎస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్నందున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని. రైతుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పనిచేసి సొసైటీని మరింత ఆర్థికంగా బలోపేతం చేయాలని, రైతులకు శ్రేయస్సు కొరకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎరువులు, విత్తనాలను రైతులకి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామసత్యం, జెడ్పిటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఎంపీటీసి గొంప తులసి,సర్పంచులు ఆదారి మహేష్, గనివాడ సన్యాసి నాయుడు,మంగరాజు, లగుడు ఎర్నాయుడు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30 లోగా పంచాయతీలు ఆడిటింగ్ చేసుకోవాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలంలో ఉన్న 22 పంచాయతీలను ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను వచ్చేనెల సెప్టెంబర్ 30లోగా ఆడిటింగ్ చేసుకోవాలని జిల్లా ఆడిటింగ్ సహాయ అధికారి ప్రభావతి, అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు.2024 సంవత్సరం నుండి ఇంతవరకు చేపట్టిన పనులను ప్రతి ఒక్క పంచాయతీలో కచ్చితంగా ఆడిటింగ్ జరపాలని అన్నారు. ఏ ఏ పనులు చేశారు వాటన్నింటికీ రికార్డు పరంగా కార్యదర్శి చూపించాలని అన్నారు. అలాగే ప్రతి ఇంటికి కొలతలు వేసి ఆ ఇంటికి పక్క రిజిస్ట్రేషన్ చేయించేటట్టు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటింగ్ సహాయ అధికారి కిషోర్, స్థానిక పంచాయతీ విస్తరణ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవం అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - మెంటాడ: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పి.హెచ్.సి వైద్యురాలు డాక్టర్ లోకప్రియ ప్రధాన అతిథిగా హాజరై ప్రజలకు విలువైన సూచనలు చేశారు. "డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ఇంటి వద్ద, పరిసరాల్లో చిన్న చిన్న నీటి నిల్వలు ఉన్నా దోమల పెరుగుదలకు దారితీస్తాయన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి.కల్పన, సి.హెచ్.ఓ సత్యనారాయణ యు డి సి స్వామి, హెచ్.వి జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ తాడ్డి మన్మధరావు, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జన శిక్షణ సంస్థాన్ ద్వారా ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - గజపతినగరం: జన శిక్షణ సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో గజపతినగరంలో ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ద్వారా పాపఢ, గరం మసాలా, పికిల్ తయారీ కోర్సులను రెండు నెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తామని శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్ ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జన శిక్షణ సంస్థ డైరెక్టర్ హరీష్ విలేకరులకు తెలిపారు. ఈ శిక్షణ రోజుకు మూడు గంటలు ఉంటుందని, 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వారు అర్హులని అన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫోటోలు రెండు, రేషన్ కార్డ్, ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని కోరారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతినగరం వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ నిర్మల జ్యోతి గజపతినగరం పట్టణంలో బుధవారం ఆకస్మికతనికి చేపట్టారు. శ్రీ సత్య సాయి ట్రేడర్స్ మరియు రెండు ప్రైవేట్ దుకాణాలను తనిఖీ చేసి యూరియా అందుబాటులో ఉందని కనుక రైతులు విధిగా ఆధార్ కార్డుతో సంప్రదించి ఎరువులు పొందవచ్చు అని తెలిపారు. రెండవ విడత యూరియా వేసే రైతులు యూరియా స్థానంలో నానో యూరియా పిచికారి చేస్తే మంచి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ కిరణ్ కుమార్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ నిరాశ్రయుల వసతి గృహం సందర్శన

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలో గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నైట్ షెల్టర్ హెూమ్‌ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హెూమ్‌లో ఉన్న బాధితులతో వారు మాట్లాడి వారి యొక్క బాగోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ విధమైన న్యాయపరమైన సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తక్షణమే పరిశీలిస్తామని వారికి తెలియజేశారు. అనంతరం పడక గదులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్ను తనిఖీ చేశారు.

కురసాల సత్యనారాయణ మృతికి శంబంగి సంతాపం

విశాలాంధ్ర - బొబ్బిలి : ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ మంగళవారం అనారోగ్య కారణంగా తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు బుధవారం కాకినాడలో మాజీ మంత్రి కురసాల కన్నబాబుని పరామర్శించారు. కురసాల సత్యనారాయణ మృతి పట్ల ఆయన తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం కురసాల సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

చినబంటుపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా నారాయణరావు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మెరకముడిదాం: చిన బంటుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా పల్లి నారాయణరావు, బుధవారం నాడు స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. వీరి చేత పీఏసీఎస్ సీఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సంతకం చేసి చైర్మన్ గా నారాయణరావు భాద్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. పాలక వర్గం రైతులుకు నిత్యం అందుబాటులో ఉంటూ సకాలంలో ఎరువులు, రుణాలు అందే విధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, బైరీపురం ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్,మాజీ మండలాధ్యక్షులు కోట్ల మోతీలాల్ నాయుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కెంగువ ధనుంజయ, ఎం రమణ మోహన్ రావు పాల్గొన్నారు.

సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర - వంగర: గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని డి ఎల్ డీఓ. హేమ సుందరరావు, ఎంపిడిఓ రఘు నాదాచారి అన్నారు. బుధవారం వారు మండలంలో కొప్పర, తలగాం, కొప్పరవలస, ఎం.సీతారామపురం తదితర గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, గ్రామాల్లో డ్రైన్ పరిశీలన తదితర వాటిని

పరిశీలించారు. డ్రైన్స్, ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని, తుఫాన్ ప్రభావం వల్ల అధికంగా వర్షాలు కురుస్తుండటం వల్ల అంటువ్యాదులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, ప్రజలకు ఎటువంటి వ్యాధులు సంభవించకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని వారు కోరారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే చేయాలని సంబంధిత మెడికల్ సిబ్బందిని కోరారు. మంచి నీరు పరీక్షలు చేయాలని సూచించారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నీటి పరీక్షలు తప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఎం. సీతారాంపురం సచివాలయంలో రికార్డులు పరిశీలించినట్లు పేర్కొన్నారు. కొప్పర లో చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు గా చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

పోలవరం కాలువ భూ సేకరణపై రైతులతో సమావేశం

విశాలాంధ్ర - వేపాడ : - మండలంలోని సోంపురం గ్రామంలో పోలవరం ఎడమ కాలువ భూ సేకరణపై టీబీపీ యూనిట్ -3 పార్వతీపురం విజయనగరం జిల్లాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ఎస్ కళావతి రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలవరం ఎడమ కాలువలో భూములు కలిసిన రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు భూ సమీకరణకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని

అన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న భూ సమీకరణ రేటు రైతులకు నచ్చనట్లయితే జిల్లా కలెక్టర్కు తమ అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని సూచించారు. అలాగే పోలవరం ఎడమ కాలుకు సంబంధించి ఇదివరకే నిర్ధారించిన భూముల్లోనే కాలువ నిర్మాణం జరుగుతుందని, అలాగే కాలువ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె.రాములమ్మ, భూ సేకరణ డిప్యూటీ తహసిల్దార్ లు పి. లావణ్య, కె. శ్రీనివాసరావులు, డిఐఎస్ ఓ కే.కృష్ణారావు, భూసేకరణ సర్వేయర్ సిహెచ్. తవిటయ్య, గ్రామ విఆర్ఓ అప్పల రామ్ రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ డ్రింకింగ్ కేసుల్లో కమ్యూనిటీ సర్వీసును శిక్షగా విధించేలా చూడాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో ఆగస్టు 20న జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ న్యాయ స్థానాల్లోని ట్రయల్ కేసుల్లో సాక్షులు, మధ్యవర్తులు తమ సాక్ష్యాలను చెప్పే విధంగా వారిని ముందుగా బ్రీఫ్ చేయాలని, న్యాయ స్థానాలను సంబంధితఎస్ఐలు, సిఐలు తరుచూ సందర్శిస్తూ, వివిధ కేసుల్లో ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును గమనిస్తుండాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. పోక్సో కేసుల్లో బాధితురాలి వయస్సును నిర్ధారించేందుకు పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాలయాల నుండి జారీ చేసిన ధృవ పత్రాలను పొందాలన్నారు. పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదులను తాము సూచించిన అధికారులు మాత్రమే విచారణ చేసి, నివేదికలను ఎస్పీ కార్యాలయాలకు నిర్దిష్ట సమయంలోగా పంపాలన్నారు. 7సం.లు కంటే ఎక్కువ శిక్షలువడే కేసుల్లో నేర స్థలంను రీజనల్ ఫోరెన్సిక్ అధికారులు సందర్శించి, ఆధారాలను సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తు వివరాలను ఈ-సాక్ష్య యాప్లోను, సిసిటిఎన్ఎస్లో ఎప్పటికప్పుడు అప్లోడు చేయాలన్నారు. 7సం.లు కంటే తక్కువ శిక్షలు విధింపబడే కేసుల్లో దర్యాప్తును 60 రోజుల్లోను, 10 సం.లు కంటే ఎక్కువ శిక్షలు విధింపబడే కేసుల్లో 90 రోజుల్లోను దర్యాప్తు పూర్తి చేసి, నిందితులపైఅభియోగ పత్రాలు దాఖలు చేయాల న్నారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, ఎన్.డి.పి.ఎస్. కేసుల్లోని నిందితులపై ఫైనాన్సియల్ దర్యాప్తు చేపట్టాలని, పశువులఅక్రమ రవాణ, కోడి పందాలు, జూదాలు నిర్వహించ కుండా చూడాలని అధికారులను జిల్లా ఆదేశించారు. దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ఎస్ కేసుల వివరాలను నకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, మహిళా పిఎస్ డీఎస్పీ ఆర్.గోవిం దరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీర కుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారికి ఉపాధి కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ఎస్ డీసీ) ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలోని ఒక నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని కోరారు. బుధవారం కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని, కొత్త పరిశ్రమలు రాలేదని, వ్యవసాయం గిట్టుబాటు లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైతే డ్రైవర్లు, పెయింటింగ్, శానిటరి, హౌస్ కీపింగ్, గార్డెనింగ్, ప్లంబింగ్ విభాగాల్లో వేలాది మంది నైపుణ్యం ఉన్న యువతకి ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డవలెప్మెంట్ అండ్ ట్రైనింగ్ (ఎస్డీ అండ్ టి) ఆధ్వర్యంలో యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి తో కూడిన ట్రైనింగ్ ఇచ్చి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముందే యువత ను సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్‌ని కోరామని భీశెట్టి తెలిపారు.

గిరిజన గ్రామాల్లో వైద్య మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన గిరిజన ప్రజానీకానికి తప్పని తిప్పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు కే.పుణ్యవతి డిమాండ్ చేశారు. పిరిడి ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి బిడ్డను పరామర్శించిన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కే.పుణ్యవతి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు గిరిజన ప్రజలకు అష్ట కష్టాలు తప్పడం లేదన్నారు బొబ్బిలి మండలం గోపాల రాయుడుపేట పంచాయతీ కొత్తబట్టి వలస గిరిజన గ్రామానికి సంబంధించి మహిళ పురిటినొప్పులతో ఇబ్బంది పడితే ఆ గ్రామానికి సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన నిండు గర్భిణీని డోలిమోతల్లో తీసుకు రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

గిరిజన శాఖ మంత్రికి కూత వేటు దూరంలో మరియు పట్టణాలకి అందుబాటులో ఉన్న గిరిజన గ్రామాలనే ఏమాత్రం పట్టించుకోకుంటుంటే కొండలపై ఉన్నటువంటి గిరిజనులు గర్భిణీలు యొక్క పరిస్థితి మరి ఇంకా అధ్వానంగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి గిరిజన గ్రామాలకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించి ఇటువంటి డోలిమాతులను నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వాలని కోరారు .లేనియెడల మహిళల్ని గిరిజనలను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పూల్ బాగ్‌లో నగరపాలక సహాయ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర -విజయనగరం: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు బుధవారం పూల్ బాగ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య విధానాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారుల్లో భవన వ్యర్థాలను వేయడన్ని గమనించిన ఆయన అక్కడున్న సిబ్బందిని మందలించారు. తక్షణమే భవన యజమానితో వ్యర్థాలను తరలించే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం డస్ట్ బిన్లలో చెత్తలను త్వరితగతిన తరలించే విధంగా చూడాలన్నారు. పారిశుధ్య సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరవుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి చెత్త సేకరణ ఏ విధంగా ఉంది అన్న విషయాలపై ఆరా తీశారు. తడి చెత్త, పొడి చెత్త వర్గీకరణ చేసి చెత్తలను తీసుకుంటున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అన్నక్యాంటీన్ కు వెళ్లి పరిసరాలను గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రహదారులపై విచ్చలవిడిగా భవన వ్యర్థాలను వేయరాదని చెప్పారు. అలా వేసినట్లయితే సదరు భవన యజమానులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. లేదంటే దోమలు వృద్ధి చెంది అనారోగ్యాలకు గురవుతారన్న విషయాన్ని గమనించాలని సూచించారు.

సర్వ మానవాళికి దేవుడు శ్రీకృష్ణుడు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: సర్వ మానవాళికి దేవాది దేవుడు శ్రీకృష్ణుడని రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్, జాతీయ ఇఫ్కో డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం శాఖ ఆధ్వర్యంలో గురజాడ కళాభారతిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ముగింపు ఉత్సవాలకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు సమితి అధ్యక్షుడు వి.శంకరరావు కలిసి శ్రీకృష్ణుడు ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం శ్రీ కృష్ణుడు పల్లకిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం ఒక మతంకు చెందినది కాదని, అన్ని మతాల జ్ఞానం ఇందులో పొందు పరచరాని తెలిపారు. సమితి అధ్యక్షుడు శంకరరావు మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 20 వ తేదీ వరకు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించమన్నారు. ఈ ఊరేగింపులో చిన్నారులు రాధ కృష్ణని వేషధారణలు, కోలాటంతో అలరించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు నాయుడు, ప్రసాదు, వంశీ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టియు జివి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జేఎన్‌టియు జివి విశ్వవిద్యాలయంలోని నూతనంగా 2025, 26 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు స్టూడెంట్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు దీనికి. ముఖ్య అతిథిగా వచ్చిన యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జి జె జయసుమ ఇంజినీరింగ్ విద్య యొక్క విశిష్టత ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు ఎల్లప్పుడూ ఉత్తేజ భరితంగా ఉంటూ కొత్త కోర్సులు పట్ల నిరంతరం ఆసక్తి పెంచుకుంటూ చదువుకోవాలని సూచించారు. యూనివర్సిటీ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఓరెంటేషన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమును నూతనంగా ప్రవేశించినటువంటి ఫస్ట్ బీటెక్ స్టూడెంట్స్ , తల్లిదండ్రులకు వివరించారు.

ఈ కాలేజీలో చదివి ఉన్నతమైన రంగాలలో ఐఏఎస్, ఐఇఎస్ , సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల గురించి వివరించారు . మా యూనివర్సిటీ ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్, మంచి వసతి గృహాలు అద్భుతమైన లైబ్రరీ ఇంజనీరింగ్ ల్యాబ్స్ అందుబాటులో ఉన్నాయని అందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జిజె నాగరాజు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వి యస్ వకుల, ఆఫీస్ ఇంచార్జ్ డాక్టర్ సిహెచ్ బిందు మాధురి, ఆఫీసు రీఛార్జ్ ఆఫ్ లైబ్రరీ డాక్టర్ శివరాం రోలంగి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు బేసిక్ సైన్స్ విభాగ అదిపతి డాక్టర్ ఎం సౌభాగ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

సర్ రోనాల్డ్ రాస్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రపంచ దోమల దినోత్సవంను పురస్కరించుకొని, బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలదండతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జీవన్ రాణి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1897లో సర్ రోనాల్డ్ రాజు దోమ జీర్ణాశయంలో మలేరియా పరానజీవిని గుర్తించారని, దోమల ద్వారా మలేరియా వ్యాప్తిస్తుందని తెలియజేశారన్నారు. ప్రజలందరూ ఈ సీజన్లో మలేరియా డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అందరూ ఇంటి లోపల, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా డ్రై డే కార్యక్రమాలను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వై. మణి, జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాతూరి నాగభూషణం జయంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి, కళా ప్రపూర్ణ, స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత పాతూరి నాగభూషణం జయంతి సందర్భంగా విజయనగరం గ్రంథాలయ సేవా సంఘం పట్టణ శాఖ తరపున, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో పట్టణ శాఖ కన్వీనర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు సమక్షంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగభూషణం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయునిలు శ్రావణి, శిరీష, తల్లిదండ్రులు శ్రీను, స్వామిలు పాల్గొన్నారు.

పింఛన్ అపీల్ ప్రక్రియకు అర్జీ పెట్టుకోవాలి

విశాలాంధ్ర - గుర్ల: దివ్యాంగుల పింఛన్ అపీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసులు అందుకున్న వారు తాము అర్హులమని భావించినట్లయితే తమ అర్జీని సమర్పించుకోవచ్చని ఎంపీడీఓ రవికుమార్ తెలిపారు. అధికారులు తమ అర్జీని పింఛన్ పోర్టల్‌లో అప్లోడ్ చేసి తదుపరి కార్యచరణ చేపడుతారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం తమని ఆస్పత్రికి హాజరు కావాలని కోరుతూ మరో నోటీస్ జారీ చేయబడుతుందని వివరించారు. ఎప్పుడు ఎక్కడ అనే వివరాలను నోటీసు ద్వారా తమకు తెలియజేస్తారని అన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్సీ ఇందుకూరి పర్యటన

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: గత వారం రోజుల క్రితం మా ఊరును ప్రభుత్వం అమ్మేసింది అంటూ కలెక్టర్ ఆఫీసులో దెప్పూరు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసినదే. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్థానిక శృంగవరపుకోట లో కిల్తంపాలెం గ్రామపంచాయతీలో గల దెప్పూరు

గ్రామంలో పర్యటించి ఊరు మొత్తంను ప్రభుత్వం అక్రమంగా జిందాల్‌కి ఎలా రిజిస్ట్రేషన్ చేసిందన్న విషయంపై ఆరా తీసారు. దెప్పూరు గ్రామంలో సర్వే నంబరు 146-4లో సుమారు 13 మంది కుటుంబాలు 33 ఎకరాల భూమిని వారు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి గతంలో జగన్ అన్న కాలనీ పేరుతో ఇల్లు ఇవ్వడం జరిగింది. ఇందులో గిరిజనులకి ఇల్లులు రిజిస్ట్రేషన్ చేస్తామంటూ గతంలో వన్ టైం సెటిల్ మెంటు ద్వారా ప్రభుత్వం డబ్బులు కూడా కట్టించుకోవడం జరిగింది. కానీ అటువంటి భూమి, వారు నివాసం ఉంటున్న ఇల్లులు జిందాల్‌కి రిజిస్ట్రేషన్ అయినట్లు ఈ మధ్య వెలుగులోకి రావడం చాలా ఆశ్చర్యంగా ఉందని రఘు రాజు అన్నారు. దీనిపై తగు విచారణ జరిపి, గిరిజనుల భూములను ఇళ్లను గిరిజనులకు బదలాయించాలని డిమాండ్ చేసారు.

దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - లక్కవరపుకోట: దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం దోమల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపైన, వీధి కాలువలో వ్యర్ధనీరు నిలవ లేకుండా జాగ్రత్తలు తీసుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

289 అనర్హుల పింఛన్లు రద్దు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని 18 సచివాలయాల పరిధిలో గల గ్రామాలకు సంబంధించి 289 మంది దివ్యాంగ పింఛన్లు అనర్హుల కారణంగా రద్దు చేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీఓ రవికుమార్ తెలిపారు. రద్దయిన పింఛన్దారులకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. మండలానికి సంబంధించి 757 మంది దివ్యాంగ పెన్షన్ దారులు ఉండగా వీరిలో 359 మంది అనర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు.అయితే వీరిలో 70మంది వృద్ధాప్య పింఛన్లకు బదిలీ చేయడం జరిగిందన్నారు. ఇంకా 289 మంది అనర్హుల జాబితాలో ఉన్నారన్నారు. వీరు నోటీసులు అందుకున్న వారు 30 రోజుల్లోపు వారి దగ్గర ఉన్న పాత సదరం ధ్రువీకరణ పత్రం, నోటీసు, ఆధార్ కార్డు, పట్టుకొని ఎంపీడీఓ కార్యాలయంలో అప్పీల్ చేసుకోవచ్చన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో ఇటీవల తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు మండలంలో ఎక్కడ ఎలాంటి ప్రమాదం, నష్టం జరగలేదని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి జెవివి రామ మోహన్‌రావు తెలిపారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్ వలన బొబ్బిలి డివిజన్లో ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ఈయనతో తాసిల్దార్ జి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

కేఆర్ పేట పాఠశాల సందర్శనలో ఎంఈఓ



విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని కేఆర్ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు తరగతి గదులు, కిచెన్ గార్డెన్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ పరిశీలించారు. 1-7 తరగతుల విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు చదివించడం, రాయించడం, చతుర్విద ప్రక్రియలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పేరెడ్‌లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు



విశాలాంధ్ర-జామి: వంద్రాగస్టు వేడుకలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పేరెడ్‌లలో మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు పాల్గొనడంతో వారి ప్రతిభను మెచ్చుకుంటూ బుధవారం పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేరెడ్‌లో పాల్గొన్న విద్యార్థులు పిన్నింటి హర్షవర్ధన్, యు.చంద్రమౌళి,జె.పూజిత, ఎస్.దీక్షిత, కె.దుర్గారావు ఎన్.రామ్‌గణేష్, కె.శివ, ఎస్.పవన్, పి,హర్ష, ఎన్.ప్రశాంత్‌లను,అలాగే స్కౌట్ మాస్టర్లు గుండాల శ్రీనివాసరావు, కొవ్వాడ శ్రీనివాసరావులను గౌడ్ కెప్టెన్ ఆర్‌విఎల్ అన్నపూర్ణలను హెచ్‌ఎం పి. బాబూలాల్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.